ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత శుక్రవారం గరిష్ఠం : 31.0 కనిష్ఠం : 24.0

ANDHRAJYOTHY



ప్రసంగిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌చార్జి కలెక్టర్ శివనారాయణశర్మ, ఎస్పీ జగదీష్

స్వర్ణ అనంతగా తీర్చిదిద్దుదాం

- సంక్షేమం, అభివృద్ధి .. రెండు కళ్లు
- సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి
- సూపర్ సిక్స్‌తోపాటు మరెన్నో పథకాలు

స్వాతంత్య్ర దినోత్సవంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి, ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ జిల్లాను స్వర్ణ అనంతగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు.

రూ.3850 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ పనులు

హంద్రీనీవా సుజల స్రవంతి(హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు అభివృద్ధికి ప్రభుత్వం రూ.3850 కోట్లు వెచ్చిస్తోందని మంత్రి పేర్కొన్నారు. వంద రోజుల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేసి, కాలువ వెడల్పు పూర్తి చేశామన్నారు. మొదటి దశలో గుంతకల్లు మండలం కసాపురం నుంచి జీడిపల్లి వరకూ నీటి సామర్థ్యం 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో తీసుకొస్తున్నామన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ డ్యాంను నింపుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,52,417 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నామన్నారు. హంద్రీనీవా నీటితో బీటీపీ, అప్పర్ పెన్నార్, పేరూరు ప్రాజెక్టులు, ఇతర చెరువు నింపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రెండో దశ జీడిపల్లి నుంచి శ్రీ సత్యసాయి జిల్లా సరిహద్దు వరకూ 80 శాతం కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశామన్నారు. రూ.33.89 కోట్లతో హెచ్చెల్సీ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర 2047 కోసం విజన్ ప్లాన్

దేశంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపడం కోసం స్వర్ణాంధ్ర- 2047 విజన్‌తో సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారన్నారు. తలసరి ఆదాయం రూ.2.66 లక్షల నుంచి 2047 నాటికి రూ. 55 లక్షలకు పెంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే 5 ఏళ్లలో పీ4 పథకం అమలులో భాగంగా ఇప్పటికే జిల్లాలో 4,800 మార్గదర్శకులు, 31 వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు పేర్కొన్నారు.

హార్టికల్చర్ హబ్‌గా అనంత

జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన కింద మొదటి విడత నిధులు రైతులకు అందించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై యంత్ర పరికరాలు, విత్తనాలు అందించామన్నారు. 2024-25లో సూక్ష్మ సేద్య పరికరాల మంజూరులో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో ఉందన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైపు...

సంక్షేమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, విద్యార్థులకు తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి నిరుపేదల ఆకలి తీరుస్తున్నట్లు మంత్రి వివరించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా 62,103 మంది యువతకు శిక్షణ ఇచ్చామన్నారు. జాబ్ మేళాల ద్వారా 26,639 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక ఏడాదికి సింగిల్ విండో విధానం ద్వారా 830 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 208 కిలోమీటర్ల జాతీయ రహదారులను అభివృద్ధి చేయగా, మరో 113.49 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి కోసం 309 హెక్టార్ల భూమిని సేకరించి 93.43 కోట్ల పరిహారం చెల్లించినట్లు మంత్రి కేశవ్ తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం కింద జిల్లాలో రూ.123 కోట్లతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పేదల గృహ నిర్మాణం కోసం సహకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

కొత్త విధానాలతో ముందుకు..

ప్రజల సౌకర్యార్థం నూతన ఇసుక పాలసీ తీసుకొచ్చామన్నారు. 165000 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించినట్లు వివరించారు. వర్షాకాలంలో ప్రజల కోసం మరో 85972 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచామన్నారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో భూఆక్రమణలు, సెక్షన్ 22ఏ, మ్యూటేషన్, సబ్ డివిజన్ ఇతర సమస్యలపై 6914 అర్జీలు రాగా 6847 అర్జీలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా 42,804 అర్జీలు స్వీకరించి 39,637 అర్జీలు పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పర్యవేక్షణలో సైతం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఇప్పటికే 99 శాతం అమలు చేసినట్లు వెల్లడించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థ సారథి, ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ జగదీష్, ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మేయర్ వసీం, జిల్లా న్యాయాధికారి బీమారావు, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, డీఎఫ్ఓ విఘ్నేష్, డీఆర్వో మలోల, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

మహిళకు పండుగ

స్త్రీ శక్తికి శ్రీకారం

- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కేశవ్





స్త్రీశక్తిని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ...

అనంతపురం టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టడంతో మహిళలకు నిజమైన పండుగ వచ్చింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని శుక్రవారం ప్రారంభించడంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ఆర్థిక శాఖ మంత్రి జెండా ఊపి, పథకాన్ని ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఆర్టీసీ అధికారులు పథకాన్ని ప్రారంభించారు. అనంతపురంలో మంత్రి కేశవ్ తొలుత జెండ ఊపి, బస్సులను ప్రారంభించారు. బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం పేరుతో సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి అమలు చేశామన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆధార్, రేషన్ కార్డు, ఓటరు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక కష్టాలెదుర్కొంటున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని తెలిపారు. త్వరలోనే చేనేత కార్మికులకు రూ.25వేలు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ప్రతి మహిళ మొహంలో సంతోషం కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఆర్టీసీ ఇన్చార్జి రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, డీఎం నాగభూపాల్, ఆర్టీఓ కేశవనాయుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మోద్దీన్, మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళ స్వప్న, నలుబోలు మధు రాయల్, తొండపునాటి రమేష్ రాయల్, ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, సరిపూటి రమణ, సింగవరం రవి, కందుకూరి నాగరాజు, వడ్డే సిమెంట్ పోలన్న పాల్గొన్నారు.

వందేమాతరం..

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

నగరపాలక సంస్థ శకటానికి మొదటి స్థానం

అనంతపురం టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దేశభక్తిని చాటిచెప్పే గీతాలు... సాంస్కృతిక కార్యక్రమాలు... ఎటుచూసినా సంబరమే... స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో కనిపించిన దృశ్యాలివి. పోలీసు జాగిలాలు, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో చేసిన విన్యాసాలు కట్టిపడేశాయి. వేడుకలకు రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ముందుగా శకటాల విభాగంలో పోలీసు, అగ్నిమాపక శాఖలు, ఏడీసీసీ బ్యాంకు, వ్యవసాయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విద్యాశాఖ, గృహనిర్మాణం, జలవనరులు, వైద్య ఆరోగ్యశాఖ, నగర పాలక, పంచాయతీరాజ్ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో అనంతపురం నగర పాలక సంస్థ శకటం మొదటి బహుమతి గెలుచుకుంది. గృహనిర్మాణశాఖ శకటం ద్వితీయ, వైద్య ఆరోగ్యశాఖ శకటం తృతీయస్థానాల్లో నిలిచి, బహుమతులు దక్కించుకున్నాయి. ఏపీఎస్పీడీసీఎల్, వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్, ఏపీఎంఐపీ, హార్టికల్చర్, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, అటవీశాఖ, మెప్మా సెర్ప్, డీఆర్‌డీఏ-వెలుగు, చేనేత జౌళి, మత్స్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసి, ఆయా శాఖల సేవలను ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అనంతపురం రక్షక్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 'ఓ దేశ్ మేరే', కురుగుంట కేజీబీవీ విద్యార్థినులు 'దేశం కోసం జీవిద్దాం', నగరానికి చెందిన కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు 'మా తెలుగు నేల.. మహా తెలుగు నేల', కళ్యాణదుర్గం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు 'భారతమాత బిడ్డలు రా..', విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 'ఏ వతన్ వతన్ మేరా ఆవాజ్ రహేతు', గార్లదిన్నె కేజీబీవీ చిన్నారులు 'ఇదే మన భారతం', రాప్తాడు మండలం గొల్లపల్లిలోని మాంటిస్సోరి ఎలైట్ పాఠశాల విద్యార్థులు 'ఓ సైనికా (ఆపరేషన్ సిందూర్)' అనే దేశభక్తి పాటలకు అదిరిపోయే నృత్యాలతో ఉత్సాహపరిచారు. అనంతరం పరేడ్ బృందాలు, నృత్యాలు ప్రదర్శించిన పాఠశాలల విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్పీ జగదీష్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.





అవార్డులు గెలుచుకున్న హౌసింగ్, నగర పాలక సంస్థ శకటాలు

నా చావుకు ఖాకీలే కారణం

- ఫిర్యాదును తప్పుదోవ పట్టించారు
- పోలీసుల నిర్లక్ష్యంతోనే చనిపోతున్నా
- వాయిస్ రికార్డు చేసి.. గర్భిణి ఆత్మహత్య



శ్రావణి (ఫైల్)

కళ్యాణదుర్గం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తన చావుకు ఖాకీలే కారణమంటూ నిండు గర్భిణి ఫోన్‌లో వాయిస్ రికార్డు చేసి, ఆత్మహత్య చేసుకుంది. పట్టణంలో మూడు నెలల గర్భిణి శ్రావణి (22) ఈనెల 14 ఫ్యాన్‌కు ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్తమామల వేధింపులు, పోలీసుల నిర్లక్ష్యంతోనే చనిపోతున్నట్లు ఆమె ఫోన్‌లో రికార్డు చేసుకున్న ఆడియో శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనను ఎస్పీ జగదీష్ సీరియస్‌గా పరిగణించారు. బాధ్యులపై విచారణకు ఆదేశించారు. కళ్యాణదుర్గానికి చెందిన శ్రావణికి ఇదే పట్టణానికి చెందిన శ్రీనివాసులుతో మూడేళ్ల క్రితం వివాహమైంది. ఆరునెలలపాటు దంపతులు సంతోషంగా ఉన్నారు. ఆ తరువాత అత్తమామలు కర్రెమ్మ, శివప్ప.. దంపతుల మధ్య గొడవలు పెట్టసాగారని శ్రావణి తల్లిదండ్రులు రామాంజినమ్మ, నాగరాజు వాపోయారు. పెద్దల సమక్షంలో పంచాయితీ చేసినా గొడవలు మాత్రం ఆగలేదు. చివరకి శ్రావణిని చంపాలని పెద్ద కుట్ర పన్నారు. తనను చంపాలని భర్త, అత్తమామాలు చూస్తున్నారని శ్రావణి చెప్పిందని ఆమె తల్లిదండ్రులు ఆవేదన చెందారు. ఇదే విషయమై పట్టణ పోలీసు స్టేషన్‌లో ఈనెల 11న ఫిర్యాదు చేశారు.

కేసును తప్పుదోవ పట్టించారా?

శ్రావణి వాయిస్ రికార్డులో పోలీసులు తన కేసును తప్పుదోప పట్టించారని వాపోయింది. ఫిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారు. ఫిర్యాదును తన భర్త, అత్తమామలకు అనుకూలంగా రాశారని కన్నీరు పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఆమె ఈనెల 14న సాయంత్రం తన పుట్టింట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకుంది.

బిడ్డకైనా న్యాయం చేయండి సారూ...



భర్త శ్రీనివాసులుతో శ్రావణి (ఫైల్)

శ్రావణి ఆత్మహత్య చేసుకునే ముందు మొబైల్ ఫోన్లో వాయిస్ రికార్డు వింటే కన్నీళ్లు తిరుగుతాయి. నా భర్త, అత్తమామలే నా చావుకు కారణం. నేనే ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్లిపోతున్నా. నా మూడేళ్ల బిడ్డ పరిస్థితికైనా న్యాయం చేయండి. పోలీసులు నా ఫిర్యాదును పట్టించుకోలేదు. తప్పుదోవ పట్టించారు. ఇక.. చనిపోతున్నా... ఇక సెలవు అంటూ కన్నీటి పర్యంతమైంది. ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో శ్రావణి భర్త శ్రీనివాసులు, అత్తమామలు కర్రెమ్మ, శివప్పను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని, విచారిస్తున్నట్లు సమాచారం.

నేడు కృష్ణాష్టమి



ప్రత్యేక అలంకరణలో రాధాపార్థసారథులు

అనంతపురం టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శనివారం జిల్లావ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయాలు ముస్తాబయ్యాయి. బృందావనాల్లో చిన్ని కృష్ణులు సందడి చేయనున్నారు. నగర శివారులోని ఇస్కాన్ మందిరంలో శుక్రవారమే కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా మొదలయ్యాయి. ఆలయ ఆవరణలో విశ్వశాంతి యజ్ఞం చేయడంతో పాటు భక్తులు హరినామ సంకీర్తనలు చేశారు. రాధా పార్థసారథులను విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇటీవల కృష్ణతత్వంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ మందిర చైర్మన్ దామోదర్ గౌరంగదాస్, భక్తులు పాల్గొన్నారు.

తెగులు.. గుబులు..!

- పంటలపై వాన ప్రభావం
- విపరీతంగా వ్యాపిస్తున్న మచ్చతెగులు
- దారుణంగా పడిపోతున్న దిగుబడులు
- తొలగించుకోవాల్సిన దుస్థితి
- అన్నదాత కుదేలు



టమోటా కాయలపై ఏర్పడిన మచ్చలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వరుస వర్షాలు.. పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. టమోటా, బీర, వేరుశనగ, కర్బూజ, కళింగర, దానిమ్మ, బొప్పాయి తదితర పంటలకు తెగులు సోకి దిగుబడి దారుణంగా పడిపోతోంది. ఎన్ని మందులు పిచికారీ చేసినా.. తెగులు అదుపులోకి రాక కొందరు రైతులు పంటలను తొలగించుకోవాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కర్బూజ, కళింగర, టమోటా, బీర, మిరప, వేరుశనగ పంటలు ఎక్కువగా సాగు చేశారు. 800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంటలు పెట్టారు. వీటిలోనూ టమోటా అధిక విస్తీర్ణంలో సాగయింది. కీలక దశలో వరుస వర్షాలు, రోజూ ఆకాశం మేఘావృతమై ఉండడం దెబ్బతీస్తున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంటలకు మచ్చ తెగులు విపరీతంగా సోకుతోంది. కర్బూజ ధర ఆశాజనకంగా ఉన్నా.. వర్షం ధాటికి తెగుళ్ల సోకి దిగుబడి దారుణంగా పడిపోయింది. తొలగించే పరిస్థితులు దాపురించాయని రైతులు వాపోతున్నారు. టమోటాకు మచ్చతెగులు సోకి పూతంతా రాలిపోయింది. పూతను నిలపడానికి ఎన్ని మందులు పిచికారీ చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. ఎకరాలో పంటకు ఒకసారి మందు పిచికారీ చేయాలంటే రూ.10వేల దాకా ఖర్చవుతోంది. బీర పంటకు కూడా మచ్చతెగులు సోకి ఆకులన్నీ ఎరుపు రంగులోకి మారిపోయాయి. వేరుశనగ పంట ఊడలు దిగే సమయంలో వర్షం కారణంగా బూడిద తెగులు సోకి, దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మొలకలు వచ్చేస్తున్నాయి. దీంతో అన్నదాతలు కుదేలవుతున్నారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.



మచ్చ తెగులు సోకిన బీర పంట

టమోటాను చుట్టుముట్టిన మచ్చ తెగులు: నరేష్, రైతు, ఒంటారెడ్డిపల్లి



నాకున్న మూడెకరాల్లో టమోటా సాగు చేశా. వర్షం దెబ్బకు పంటకు మచ్చతెగులు సోకింది. దీని నివారణకు ఒకసారి మందు పిచికారీ చేయాలంటే ఎకరాకు రూ.10 వేలు ఖర్చవుతోంది. ఎన్నిసార్లు మందులు పిచికారీ చేసినా మచ్చతెగులు అదుపులోకి రావడం లేదు. దీంతో చేసేదిలేక పంటను వదిలేశాం.

టమోటాపై నీళ్లు నిలబడుతున్నాయి



నాకున్న మూడెకరాల్లో టమోటా సాగు చేశా. కాయలపై వర్షపు నీళ్లు నిలబడి, మచ్చతెగులు సోకుతోంది. ఎన్ని మందులు పిచికారీ చేసినా ప్రయోజనం దక్కట్లేదు. వర్షం తగ్గితేనే తెగుళ్లు అదుపులోకి వస్తాయి.

-రవి, టమోటా రైతు, ఒంటారెడ్డిపల్లి

టెక్ జగదీష్

- జిల్లా పోలీసు శాఖకు ఎస్పీ డిజిటల్ హంగులు
- పల్లె సీమల్లో ప్రత్యేక వాహనాలతో అవగాహన
- నేరాల నియంత్రణకు నూతన ఆలోచన
- సాధారణ నేరాలతోపాటు, సైబర్ క్రైంపై ప్రచారం
- లక్షల మందికి చేరిన పోలీసు ప్రచార కార్యక్రమాలు

7లో

పురస్కారాల పండుగ

అనంతపురం జిల్లాలో..



మంత్రి కేశవ్ నుంచి అవార్డు అందుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్ | మల్లికార్జున, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | రామకృష్ణారెడ్డి, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ | శ్రీనివాస్, ఆర్డీఓ, గుంతకల్లు | రూపానాయక్, సర్వే ఏడీ | శ్రీనివాసరెడ్డి, ఫైర్ ఆఫీసర్ | శ్రీనివాసయాదవ్, పరిశ్రమల శాఖ జీఎం | సురేఖా రాణి, ఎడీసీసీ బ్యాంక్ సీఈఓ | ప్రసాద్‌బాబు, డీఈఓ | తరుణ్‌కుమార్, పీడీ, ఎన్‌హెచ్ఏఐ | విశ్వనాథరెడ్డి, మైనర్ ఇరిగేషన్, ఎస్ఈ | రమ, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ | అరుణకుమారి, డీసీఓ | ఇలియాజ్ బాషా, ఏఎస్పీ | శ్రీనివాసరావు, ఎస్‌డీపీఓ



వెంకటేశ్వర్లు, ఎస్‌డీపీఓ | శ్రీనివాసులు, ఎస్‌డీపీఓ | రవిబాబు, ఎస్‌డీపీఓ | మహబూబ్ బాషా, డీఎస్పీ | ధరణికిషోర్, ఎస్‌బీ సీఐ | నీలకంఠేశ్వరరెడ్డి, డీఎస్పీ, ఏఆర్ | క్రాంతికుమార్, ఎస్‌బీ సీఐ | హరినాథ్, సీఐ, డీసీఆర్‌బీ | విజయభాస్కర్ గౌడ్, డీసీఆర్‌బీ | శ్రీకాంత్‌యాదవ్, టూటౌన్ సీఐ | వెంకటేష్ నాయక్, ట్రాఫిక్ సీఐ | శేఖర్, అనంతపురం రూరల్ సీఐ | వి.మనోహర్, గుంతకల్లు వన్‌టౌన్ సీఐ | వెంకటరమణ, రాయదుర్గం సీఐ | మహానంది, ఉరవకొండ సీఐ | సాయిప్రసాద్, తాడిపత్రి సీఐ | పవన్‌కుమార్, ఆర్ఐ, ఏఆర్



సాగర్, ఎస్ఐ, నార్పల | వెంకటస్వామి, కసాపురం ఎస్ఐ | జనార్దన్‌నాయుడు, ఉరవకొండ ఎస్ఐ | నాగమధు, కణేకల్లు ఎస్ఐ | భారతి, ఎస్ఐ, అనంతపురం | లోక్‌నాథ్ చౌదరి, ఎస్‌బీ ఎస్ఐ | ప్రవీణ్, ఎస్‌బీ ఎస్ఐ | జఫీర్, ఆర్ఎస్ఐ | మురళీ మోహన్, సీనియర్ అసిస్టెంట్ | గోపీకృష్ణ, డీపీఓ ఆఫీస్ సూపరింటెండెంట్ | శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ | తిప్పరాజు, హెడ్ కానిస్టేబుల్ | ప్రసాద్‌రెడ్డి, సీఐ, పీటీసీ | మురళీ కృష్ణ, యోగా మాస్టర్ | వీరేష్ | షారోన్ సోనియా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్



ఆత్మారామ్, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ | జయచెన్నారెడ్డి, టీఏ | విశ్వనాథ్‌చౌదరి, సీఐ | కేపీ లింగయ్య, ఏడీఎఫ్ఓ | జయనాథ్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ | జాకీర్ హుస్సేన్, ఎక్సైజ్ ఎస్ఐ | సూర్యనారాయణరెడ్డి, డీపీఆర్ఓ ఆఫీస్ | దామోదర్‌రెడ్డి, డీపీఆర్ఓ ఆఫీస్ | కిరణ్‌బాబు, డీపీఆర్ఓ ఆఫీస్ | వీక్షిత్, ఎంపీ కుమారుడు | దగ్గుపాటి హర్షిత, ఎమ్మెల్యే కుమార్తె | హేమంత్‌కుమార్, సీఐ, | భాస్కర్ నాయుడు, పీసీ

శ్రీ సత్యసాయి జిల్లాలో..



మంత్రి సవిత నుంచి అవార్డు అందుకుంటున్న పట్టుపరిశ్రమ శాఖ అధికారి శోభారాణి | రాజశేఖర్‌రెడ్డి, భూగర్భ జల శాఖ, డీడీ | రాజు, పౌరసరఫరాల శాఖ, డీఎం | ఫైరోజ్‌బేగం, డీఎంహెచ్ఓ | మధుసూదన్, డీసీహెచ్ఎస్ | పద్మావతి, మెప్మా పీడీ | సంజీవయ్య, ఆర్అండ్‌బీ అధికారి | విజయభాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ | సంపత్‌కుమార్, ఎస్ఈ, ఏపీఎస్పీడీసీఎల్ | వెంకటసుబ్బయ్య, జడ్పీ డిప్యూటీ సీఈఓ | కౌసల్య సాయి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్



నాగకుమార్ జెడ్ఎం, ఏపీఐఐసీ | నరసింహరాజు, దేవదాయశాఖ | కరుణసాగర్‌రెడ్డి, రవాణా శాఖ అధికారి | కృష్ణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ | నరసయ్య, పీడీ, డీఆర్‌డీఏ | శ్రీనివాసులు, ట్రెజరీ అకౌంట్స్ అధికారి | వేణుగోపాల్‌రెడ్డి డీపీఆర్ఓ | మాధవనాయుడు అగ్నిమాపకశాఖ | మధుసూదన్, డీపీటీఓ ఏపీఎస్ఆర్టీసీ | ప్రమీల శిశుసంక్షేమ శాఖ | ప్రమోద్‌కుమార్ కమిషనర్, ధర్మవరం | కిరణ్‌కుమార్ కమిషనర్, కదిరి | క్రాంతికుమార్ కమిషనర్, పుట్టపర్తి

యువకుడి ఆత్మహత్య

● టీడీపీ నాయకుడిపై ఫిర్యాదు



సునీల్ (ఫైల్)

పరిగి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెంకటాద్రి లేఅవుట్ ఎదురుగా షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో శుక్రవారం సునీల్ (25) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన మేరకు... సునీల్ రొద్దం మండలం మోపర్లపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళతో ఫోన్‌లో మాట్లాడుతుండే వాడు. ఈ విషయాన్ని గ్రామస్థులు పరిగి మండలం విట్టాపల్లిలో ఉన్న ఆ మహిళ బంధువులకు తెలిపారు. దీంతో విట్టాపల్లి గ్రామానికి చెందిన బంధువు ఒకరు పరిగి టీడీపీ నాయకుడు పాళ్యం చంద్రతో కలిసి గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో తిరుమల లేఅవుట్‌లో నివసిస్తున్న సునీల్ ఇంటికి వెళ్లారు. అతడిని దుర్భాషలాడుతూ ఖుషి రెస్టారెంట్ వెనుకవైపునకు తీసుకెళ్లారు. ఆ ఇద్దరు వ్యక్తులు కలిసి సునీల్‌పై ఇష్టానుసారంగా దాడిచేశారు. ఈ అవమానం భరించలేకనే అదేరోజు రాత్రి షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి తండ్రి నారాయణప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు కియ పరిశ్రమలో పని చేస్తూ జీవించేవాడు. టీడీపీ నాయకుడు పాల్యం చంద్ర పరారీలో ఉన్నాడు. అతడు దొరికేతే విట్టాపల్లికి చెందిన మరో వ్యక్తి ఎవరన్నది తెలుస్తుందని పోలీసులు పేర్కొన్నారు. కాగా పాళ్యం చంద్రతోపాటు విట్టాపల్లికి చెందిన ఓ వ్యక్తి ఇష్టానుసారంగా కొట్టి, అవమానించడంతోనే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడు సునీల్ తల్లి దేవి పేర్కొన్నారు.

పల్లె ప్రగతికి పురస్కారాలు


ఢిల్లీలో అందుకున్న నలుగురు సర్పంచ్‌లు



అవార్డు అందుకుంటున్న గొట్లూరు సర్పంచ్ పిట్టా నరసమ్మ

ధర్మవరంరూరల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో ప్రగతికిగాను ఉమ్మడి జిల్లాకు నాలుగు అవార్డులు దక్కాయి. వాటిని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ శుక్రవారం ఢిల్లీలో ప్రదానం చేసింది. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు వాటిని అందుకున్నారు. ధర్మవరంల మండలం గొట్లూరులో తడి, పొడిచెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మెరుగైన పనితీరు కనబరచడంతో అవార్డు దక్కింది. సర్పంచ్ పిట్టా నరసమ్మ అవార్డు అందుకున్నారు.

యంగన్నపల్లి సర్పంచ్‌కు..



అవార్డుతో యంగన్నపల్లి సర్పంచ్ భరత్‌కుమార్

గుత్తిరూరల్(ఆంధ్రజ్యోతి): కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించడంతో మండలంలోని యంగన్నపల్లికి అవార్డు దక్కింది. దానిని సర్పంచ్ భరత్‌కుమార్ ఢిల్లీలోని ఎర్రకోటలో అందుకున్నారు.

బొందలవాడ సర్పంచ్‌కు..



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆలం శిరీష దంపతులు

నార్పల (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొందలవాడ గ్రామ పంచాయతీకి అవార్డు దక్కింది. దీంతో ఆ గ్రామ సర్పంచ్ ఆలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు దంపతులు ఢిల్లీలో అవార్డు అందుకున్నారు. ఈ గుర్తింపు బొందలవాడ గ్రామప్రజలకే దక్కుతుందని వారు పేర్కొన్నారు.

వ్యాసాపురానికి..



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సీతారాములు

ఉరవకొండ(ఆంధ్రజ్యోతి): మండలంలోని వ్యాసాపురం గ్రామ పంచాయతీకి అవార్డు దక్కడంతో సర్పంచ్ సీతారాములు ఢిల్లీలో అందుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో టెకీ మృతి

పెనుకొండ రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని హరిపురం వైజంక్షన్‌వద్ద 44వ జాతీయరహదారిపై ద్విచక్రవాహనం బోల్తాపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నావ కృష్ణమూర్తి(35) శుక్రవారం మృతి చెందాడు. కియ ఏఎస్ఐ వెంకటరమణ తెలిపిన మేరకు కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామానికి చెందిన నావ కృష్ణమూర్తి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. బెంగళూరు నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తుండగా హరిపురం వైజంక్షన్ వద్ద అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తిని స్థానికులు పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య సుష్మిత ఉన్నారు. తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సౌత్‌జోన్ పోటీల్లో చిత్తూరు, కడప జట్ల గెలుపు

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సీనియర్ మహిళల సౌత్‌జోన్ క్రికెట్ పోటీల్లో కడప, చిత్తూరు జట్లు గెలుపొందాయి. ఆర్డీటీ స్టేడియంలో శుక్రవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ సీనియర్ మహిళల క్రికెట్ పోటీలు నిర్వహించారు. రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో కడప, నెల్లూరు జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. సుహానా 60, జెస్సికా 51పరుగులు చేశారు. కడప బౌలర్ ప్రియాంక 5వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కడప 35.2 ఓవర్లలోనే 2వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వింధ్య భారతి 95పరుగులు సాధించారు. అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో చిత్తూరు, అనంతపురం జట్ల మధ్య జరిగిన పోరులో మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు నిర్ణీత 50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 260పరుగులు చేసింది. బ్యాటర్లు పద్మజ 141 పరుగులు, గ్రీష్మ 37పరుగులు సాధించారు. అనంతరం బరిలోకి దిగిన అనంతపురం ఆరు వికెట్లు కోల్పోయి 132పరుగులు మాత్రమే సాధించి ఓటమిపాలైంది. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

టెక్ జగదీష్

జిల్లా పోలీసు శాఖకు ఎస్పీ డిజిటల్ హంగులు



జిల్లా పోలీస్ శాఖకు అదానీ కంపెనీ ఇస్తున్న సురక్ష వాహనాన్ని అందుకుంటున్న ఎస్పీ జగదీష్

పల్లెసీమల్లో ప్రత్యేక వాహనాలతో అవగాహన

- నేరాల నియంత్రణకు నూతన ఆలోచన
- సాధారణ నేరాలతోపాటు సైబర్ క్రైంపై ప్రచారం
- లక్షల మందికి చేరిన పోలీసుల ప్రచార కార్యక్రమాలు

అనంతపురం క్రైం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలీసుల పని తీరు మారింది. గ్రామ సీమల్లో ఏదైనా సమస్య వస్తే పోలీసులను ఆశ్రయించే ధైర్యం పల్లె ప్రజలకు వచ్చింది. గతంలో దొంగతనం జరిగినా, మోసపోయినా పోలీస్‌స్టేషన్‌కు ఎందుకు లేబ్బా అనుకుని మౌనంగా ఉండిపోయేవారు. అయితే జిల్లాకు ఎస్పీగా జగదీష్ వచ్చాక పరిస్థితి మారింది. గో బ్యాక్ టు విలేజ్ అంటూ పల్లె ప్రజల చెంతకే పోలీసు సేవలు వెళ్లేలా పని చేస్తున్నారు. ప్రమాదాలు, నేరాలు, చోరీలు జరిగిన తర్వాత నివారణ చర్యలు, రికవరీ చేయడం కంటే క్రైం జరగకుండా చూడటమే లక్ష్యంగా డిజిటల్ పోలీసింగ్‌తో ప్రజల్లో చైతన్యం నింపేందుకు నడుంబిగించారు. ప్రజలకు నేరాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఎసురక్ష్ అనే సరికొత్త కార్యక్రమం చేపట్టారు. దీని గురించి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సరికొత్త టెక్నాలజీని వాడుకుంటూ జనరల్ క్రైంతోపాటు, సైబర్ క్రైంపై సుమారు 11 లక్షల మందికి చైతన్యం కలిగించేలా కృషి చేశారు.

'సైబర్' నియంత్రణతో మొదలుపెట్టి..

సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోతున్న వైనాన్ని జిల్లాకు వచ్చిన కొత్తలోనే ఎస్పీ జగదీష్ గమనించారు. దీనికి చెక్ పెట్టాలని భావించారు. నగరాలు, పట్టణాల్లో ప్రజలకు సైబర్ మోసాలపై కొంత అవగాహన ఉంటుంది. అదే గ్రామీణ ప్రజల్లో ఉండే అవకాశం తక్కువ. అందుకే వారికి సైబర్ మోసాలపై అవగాహన కల్పించడానికి అడుగులు వేశారు. ఎస్‌బీఐ సహకారంతో మూడు డిజిటల్ వాహనాల ను తెప్పించారు. వాటికి 'సైబర్ సురక్ష' పేరుతో ప్రత్యేకంగా సిద్ధం చేయించారు. వాటిలో డిజిటల్ స్క్రీన్లు పెట్టించి, సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి...?. వాటి నుంచి మనం ఎలా రక్షించుకోవచ్చు అనే కంటెంట్‌తో 20 నుంచి 30 నిమిషాల నిడివి ఉన్న వీడియోలు ప్రదర్శింపజేశారు. ఈ వాహనాలను ప్రతి పల్లెకు పంపి గ్రామీణ ప్రజల కు అవగాహన కల్పించారు. ఫిబ్రవరిలో మొదలు పెట్టిన ఈ సైబర్ సురక్ష వాహనాలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 పోలీస్టేషన్ల పరిధిలో తిరిగాయి. ప్రతి స్టేషన్ పరిధిలోని ప్రధాన పల్లెలన్నీ చుట్టేశాయి. సైబర్ నేరగాళ్ల నుంచీ వచ్చే లింక్స్ ఓపెన్ చేయకూడదని, సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీలు చెప్పరాదని, ఆశకు పోయి పెట్టుబడి పెట్టి మోసపోకూడదని తెలియజేసే వీడియోల ద్వారా సందేశం ఇచ్చే వీడియోలతో చైతన్యం తెచ్చారు. మన భద్రత- మన బాధ్యత అనే నినాదంతో ప్రజల్లో మార్పు తేవడానికి కృషి చేస్తున్నారు.

నేరాలకు 'అష్ట' దిగ్బంధనం వేసేలా...

ఈ సైబర్ సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఎస్పీ 8 మార్గాలను ఎన్నుకున్నారు. డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు పెట్టించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రత్తంగా ఉండేలా వందలాది ఆటోల ద్వారా టామ్-టామ్ వేయించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించే అంశాలు ఉన్న 10 వేల వరకూ క్యాలెండర్లు ముద్రించి ఆఫీసులు, కాలేజీలు, స్కూళ్లకు అందజేశారు. పోస్టర్లు ముద్రించి బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో అతికించారు. హోర్డింగ్స్ ద్వారా అవగాహన పెంచారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం కెపాసిటీ బిల్డింగ్ పేరుతో పోలీసులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల్లో చైతన్యం తేవాలని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సుమారు 1200మందిని సైబర్ వలంటీర్లుగా రిజిస్ట్రేషన్ చేయించి భాగస్వాములను చేశారు. వారి ద్వారా మరో 15 వేల మందికి సమాచారం చేరేలా అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడే రిటైర్డ్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులకు అవగాహన క్యాంపులు పెట్టించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో 'సైబర్ సురక్ష యాప్' తయారు చేసించి మహిళా సంరక్షణ కార్యదర్శులుతో ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతుల్లో అవగాహన పెంచేలా చేశారు.



డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న సురక్ష వాహనం

ప్రతి పల్లెకు సొంత 'సురక్ష' వాహనం

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు చేసిన ప్రయోగం విజయవంతం కావడంతో నిత్యం జరిగే నేరాలపై కూడా ప్రజల్లో చైతన్యం తేవాలని జిల్లా పోలీస్‌శాఖ తరఫున ఎస్పీ శ్రీకారం చుట్టాడు. అదానీ సిమెంట్స్ సంస్థ సీఎస్ఆర్ కింద ఒక వాహనాన్ని పోలీసుశాఖకు అందించింది. దాన్ని 'సురక్ష' వాహనంగా మార్పు చేయించారు. చోరీలు, మహిళలు, పిల్లలపై దాడులు, అఘాయిత్యాలు, సైబర్ నేరాలు వంటివి ఎలా జరుగుతాయి...? వాటి బారిన పడకుండా ఎలా రక్షించుకోవాల నే అంశాలపై వీడియోలు తయారు చేయించారు. ఆ సురక్ష వాహనం లో ఒక డ్రైవర్, ఆపరేటర్‌ను అందుబాటులో ఉంచి జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాలకు వాహనాన్ని తిప్పుతూ డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచారు. ఈ ఏడాది ఏప్రిల్ 7న ఈ 'సురక్ష' వాహనాన్ని ఎస్పీ జగదీష్ ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రతి పోలీస్టేషన్ పరిధిలోని పల్లెల్లో, స్కూళ్ల, కళాశాలలు, ప్రజలు రద్దీగా ఉండే కూడళ్లు, సర్కిళ్లలో డిజిటల్ స్క్రీన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 23 స్టేషన్ల పరిధిలో సుమారు 1,50,000 లక్షల మంది ప్రజలకు ఆ సందేశం చేరేలా పోలీసు శాఖ కృషి చేసింది. ఎస్పీ జగదీష్ తీసుకున్న నిర్ణయాల వల్ల డిజిటల్ పోలీసింగ్ విధానం ద్వారా నేరం, ఘోరం జరగక ముందే అప్రమత్తమయ్యే అవకాశం ప్రజలకు కలిగింది.



సైబర్ నేరాలపై అవగాహన కోసం ఆటోల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ జగదీష్





సురక్ష వాహనం

అప్రమత్తం చేయడమే లక్ష్యం

జిల్లా ప్రజల్లో నేరాలు, వాటి తీరు, జాగ్రత్త పడటం ఎలా అనే అంశాలపై అవగాహన, చైతన్యం తేవడం కోసమే 'సైబర్ సురక్ష', 'సురక్ష' అనే ప్రత్యేక వాహనాలతో డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తు న్నాం. మొదట సైబర్ నేరాల నుంచి ప్రజలను అప్రమత్తం చేయడానికి 'సైబర్ సురక్ష' పేరుతో మూడు వాహనాల ద్వారా జిల్లావ్యాప్తంగా అవగాహన కల్పించాం. సత్ఫలితాలు రావడంతో సురక్ష అనే మరో వాహనంతో ప్రతి స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాలు, స్కూళ్లు, కళాశాలల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నేరాలు జరిగిన తర్వాత రికవరీ చర్యలు తీసుకోవడం కంటే... నేరాల బారిన ప్రజలు పడకుండా ఉండేలా చేయడమే ధ్యేయంగా డిజిటల్ రూపంలో అవగాహనా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నాం. -జగదీష్, ఎస్పీ, అనంతపురం



నేరాల నియంత్రణకు రన్ ఫర్ అనంత కార్యక్రమంలో ఎస్పీ జగదీష్



స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా అనంతపురం కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ



జిల్లా స్పెషల్‌బ్రాంచి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జగదీష్



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలో పాల్గొన్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి, మేయర్ వశీం తదితరులు



పేరూరు ఎంజేపీ గురుకుల పాఠశాలలో జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురంలోని జడ్పీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



బీకేఎస్ జడ్పీ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ



జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పంచాయతీరాజ్ సబ్‌డివిజన్-1 డీఈ లక్ష్మీనారాయణ



పీఆర్ ఎస్ఈ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న అనంతపురం రూరల్ జేఈఈ వెంకటశేషయ్య

సొసైటీ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ



సొసైటీ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న సీఈఓ తదితరులు

అనంతపురం రూరల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): రాచానపల్లి సొసైటీ చైర్మన్‌గా పాముర్తాయి రఘు బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఆయనతో పాటు సభ్యులు మారినేని శ్రీనివాసులు, బండి నారాయణప్ప బాధ్యతలు స్వీకరించారు. వారికి సొసైటీ సీఈఓ శ్రీనివాసులు ఇతర ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రైతులకు మూడు రూ.లక్షల చెప్పున రుణాలు మంజూరు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలందిస్తూ.. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాయకులు సుబ్బారావు, వేణుగోపాల్, కిరణ్, సుబ్బు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మహిళల అభ్యున్నతి

●ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ● స్త్రీశక్తి పథకం ప్రారంభం



బీకేఎస్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తదితరులు



వెంకటాపురం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

బుక్కరాయసముద్రం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం వారు ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డితో కలిసి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం- నార్పల పల్లె వెలుగు బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణించే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతకుమునుపు అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత వారు ఆ బస్సులో మహిళలతో పాటు కొద్దిదూరం ప్రయాణించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత, సహకార సొసైటీ చైర్మన్ కేశన్న, కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, డేగల క్రిష్ణమూర్తి, ఎస్‌నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, రవీంద్ర, జీసీ బాబు, ఓబులపతి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

హామీని నెరవేర్చిన చంద్రబాబు: ఎమ్మెల్యే పరిటాల సునీత

●రామగిరి: ఎన్నికల హామీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇక నుంచి మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వెంకటాపురంలో ఆమె స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ఆర్టీసీ బస్సును ప్రారంభించగా.. అందులో మహిళలు నసనకోట, గంగంపల్లి మీదుగా తిరుమలదేవర దేవస్థానం వరకు ఉచిత ప్రయాణం చేశారు. వారితో పాటు ఎమ్మెల్యే కూడా ప్రయాణించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇది మహిళా లోకానికి సీఎం చంద్రబాబు ఇచ్చిన కానుక అని అన్నారు. కర్ణాటక ప్రాంతానికి వెళ్లే బస్సుల్లో ఉచితప్రయాణ సౌకర్యం లేకపోవడం ఇబ్బందిగా ఉందని, ఈ బస్సుల్లో కూడా మహిళలకు అనుమతి ఇవ్వాలని రవాణా మంత్రితో పాటు ఆర్టీసీ ఎండీ దృష్టికి తీసుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.

● రాప్తాడు: మండలంలోని బండమీదపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు స్త్రీ శక్తి పథకాన్ని నిర్వహించారు. ఆర్టీసీ బస్సును అలంకరించి టెంకాయ కట్టి, కేక్ కట్ చేసి ప్రారంభించారు. మహిళలు అందులో కొంతదూరం ప్రయాణించి హర్షం వ్యక్తం చేశారు. జై చంద్రబాబు, జై పరిటాల సునీత అంటూ నినాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ తిరుపాలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

●కనగానపల్లి: మండల కేంద్రంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించగా.. పలువురు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. కనగానపల్లి నుంచి అనంతపురానికి, ధర్మవరం నుంచి కళ్యాణదుర్గానికి ఉచితంగా ప్రయాణించారు. అనంతరం ఆనందం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

●శింగనమల: మండలంలోని కల్లుమడి గ్రామంలో టీడీపీ నాయకులు ఓబిరెడ్డి, అధ్యక్షుడు ఓబుళరాజు తదితరులు స్త్రీశక్తి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సును ప్రారంభించి అందులో మహిళలతో పాటు వారు కూడా కొద్ది దూరం ప్రయాణించారు.

జాతీయ అథ్లెటిక్ పోటీలకు జిల్లా వాసులు

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు జిల్లా వాసులు ఎంపికయ్యారు. ఇటీవల బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన 36వ ఏపీ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన అర్వాన్‌ఖాన్, ఐశ్వర్య, చంద్రశేఖర్, నవీన్‌కుమార్ నాయక్, లావణ్యలు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. సెప్టెంబరులో చండీఘర్‌లో జరిగే నేషనల్ అథ్లెటిక్ పోటీల్లో వీరు పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్ నాయక్, ఇస్మాయిల్‌లు తెలిపారు.

క్రీడాకారులకు అభినందనలు

అనంతపురం క్లాక్‌టవర్: జాతీయ పారా అథ్లెటిక్ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు శృతి, మధు, సుదర్శన్ ఎంపికయ్యారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని అశోక్‌నగర్‌లోని డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియంలో శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ వారిని కోచ్‌లతో కలిసి అభినందించారు. ఈనెల 29వతేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో నిర్వహించే పోటీల్లో వారు పాల్గొననున్నట్లు చెప్పారు. శాప్‌కోచ్‌లు అనీల్‌కుమార్, జెబీవుల్లా, మంజుల, నరేష్‌కుమార్, ప్రతాప్, లక్ష్మి, సంధ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతుల అందజేత

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు సుంకర రమేష్ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ రాసి అనంతరం మెయిన్ డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన పదిమందికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణనగదు బహుమతులు అందజేశారు. నగరంలోని తన నివాసానికి శుక్రవారం వచ్చిన వారికి ఆయన బహుతులు అందజేశారు. ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ దీప్‌కిరణ్ రెడ్డి, కార్యదర్శి రాయల్ రంగా, సహాయ కార్యదర్శి నాగశివ, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థ్, దివ్యాన్సి ఆస్పత్రుల ప్రారంభం



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ అంబికా

అనంతపురం వైద్యం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన సిద్ధార్థ్ హాస్పిటల్‌ను, దివ్యాన్సి ఆయుర్వేద ఆస్పత్రిని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఆయన కుమారుడు డాక్టర్ వీక్షిత్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలందించాలని వైద్యులు శంకర్‌నారాయణ, హిమజను కోరారు. కార్యక్రమంలో డెమో త్యాగరాజు, హెచ్ఈఓ గంగాధర్, పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురంరూరల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి):మండలంలోని శిల్పారామంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు శిల్పారామం ఏఓ శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5:30గంటల నుంచి వేడుకలు ప్రారంభమవుతాయన్నారు.

చెన్నేకొత్తపల్లి: కోనకన్వాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు దత్తానంద గిరి స్వామి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరగనున్నాయి. శనివారం నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పాఠశాలల్లో సందడి

అనంతపురం విద్య/ టౌన్ ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవంతో పాటు కృష్ణాష్టమి సందడి కొనసాగింది. అందులో భాగంగా రుద్రంపేటలోని శ్రీచైతన్య, ఆజాద్‌నగర్‌లోని నవభారత్ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.



రుద్రంపేట శ్రీచైతన్యలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



నవభారత్ స్కూల్లో..

'అయ్యప్పస్వామి ఆలయ కమిటీని ప్రక్షాళన చేయాలి'

అనంతపురం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని చెరువుకట్ట అయ్యప్పస్వామి ఆలయ కమిటీని ప్రక్షాళన చేయాలని శ్రీ సాయి అయ్యప్ప సేవాసమాజం నాయకులు డిమాండ్ చేశారు. చెరువుకట్ట అయ్యప్పసామి ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సమాజం ఉపాధ్యక్షుడు గజేంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి నాగలింగారెడ్డి, ఉపకార్యదర్శి కేశవ, గురుస్వామి రంగాచారి మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఆలయ కమిటీకి సంబంధించి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అధ్యక్షులుగా కొనసాగుతున్నారని, ఈ విధానాన్ని ప్రక్షాళన చేయాలని అన్నారు. ప్రస్తుతం అధ్యక్షుడుగా కొనసాగుతున్న బుట్నా మణికంఠ కనీసం కార్యవర్గ సమావేశం నిర్వహించకుండా సొంత నిర్ణయాలతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆలయ కమిటీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆడిటోరియం ప్రారంభం

అనంతపురం విద్య, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ఎంపీ ల్యాడ్స్ రూ.10లక్షల నిధులతో ఆడిటోరియంను నిర్మించారు. దానిని శుక్రవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీవీఈఓ వెంకటరమణానాయక్, ప్రిన్సిపాల్ గురుప్రసాద్, అధ్యాపకులు. సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ చర్యలు హర్షణీయం'

అనంతపురం వైద్యం, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): గిరిజన మహిళపట్ల అసభ్యకరంగా ప్ర వర్తించిన ఎస్ఐ రాజశేఖర్‌ను ఉద్యోగం నుంచి తొలగించిన రాష్ట్ర ప్రభుత్వ చర్యలు హర్షణీయమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల నుంచి, ఇతర వ్యక్తులనుంచి తమకు అన్యాయం జరుగుతోందని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మహిళలను లొంగదీసుకునే దుర్మార్గమైన వ్యక్తులకు ఎలాంటి శిక్షలు వేసినా సమాజం హర్షిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

రెండు గ్రామాల్లో .. నీటి సమస్య పరిష్కారం

శింగనమల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో రెండు గ్రామాల్లో తాగు నీటి సమస్యను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీచొరవతో పరిష్కరించామని ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. శింగనమల ఎస్సీ కాలనీ, శివపురం మరవకొమ్మవద్ద నీటి సమస్య తీవ్రంగా ఉండేదని, సమస్యను ఎమ్మెల్యే దృష్టి తీసుకుని తీసుకెళ్లగా ఆమె స్పందించి వెంటనే శింగనమల ఎస్సీ కాలనీకి రూ.2.50 వేలు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి నూతన బోరు పైపులైన్ ఏర్పాటుకు సహకారం అందించారని తెలిపారు. అలాగే శివపురం మరవకొమ్మ వద్ద బోరుకు విద్యుత్ అధికారులతో చర్చి నూతన విద్యుత్ కనెక్షన్ ఇప్పించి నీటి సమస్య పరిష్కరించారని తెలిపారు. శింగనమల ఎస్సీ కాలనీ నూతన బోరు ను ఎంపీడీఓ శుక్రవారం పరిశీలించారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థికి నగదు బహుమతి అందజేత

బుక్కరాయసముద్రం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత టెన్త్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి రూ. 25వేలు నగదును అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ఆయన నగదు బహుమతి అందించారు. ఎస్ఎంసీ చైర్మన్ లింగమయ్య, హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

● వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు, కోర్టులు, పోలీస్‌స్టేషన్లు, యూనివర్శిటీలు, ఆస్పత్రులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛందసేవా సంస్థల కార్యాలయాలు తదితర చోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. పలుచోట్ల స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను, జాతీయ పతాకాన్ని ఊరేగించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నగరంలోని టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



జేఎన్‌టీయూలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వీసీ సుదర్శన్‌రావు



సెంట్రల్ యూనివర్సిటీలో జాతీయజెండాకు వందనం చేస్తున్న వీసీ ఎస్ఏ కోరి



ఎస్కేయూలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ అనిత



విజయనగర లా కళాశాలలో జెండా వందనం చేస్తున్న అధ్యాపకులు



అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ముఖ్య అతిథులు



ఏడీసీసీ బ్యాంకులో.. చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు



అర్బన్‌బ్యాంకులో చైర్మన్ జేఎల్ మురళీధర్



కనగానపల్లి కేజీబీవీలో జెండా వందనం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్



బీజేపీ కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్



అహుడా కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ టీసీ వరుణ్



మినర్వా పాఠశాలలో మహనీయుల వేషధారణలో చిన్నారులు



సీపీఐ కార్యాలయంతో పార్టీ నేత జగదీష్



మాంటిస్సోరి స్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సెక్రటరీ మాధవి



సాయివిజ్ఞాన్ పాఠశాలలో జెండా పండుగ సందడి



రాచానపల్లి వద్ద ఎరా స్కూల్లో జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



నవభారత్ స్కూల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది



నార్పలలోని మిత్ర పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఫైట్‌మాస్టర్లు రామ్, లక్ష్మణ్



గార్లదిన్నె ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకటనారాయణ



శింగనమల మండలం గుమ్మేపల్లి పంచాయతీలో జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ లలితమ్మ



ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

రూ.లక్ష విలువైన ఫర్నిచర్ వితరణ


పిడికిటి తిప్పన్నచౌదరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గంరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కంబదూరు మండలం రాళ్ల అనంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. లక్ష విలువ చేసే ఫర్నిచర్‌ను అదే గ్రామానికి చెందిన దేవాదాయశాఖ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ పిడికిటి తిప్పన్నచౌదరి శుక్రవారం అందజేశారు. ఆయన భార్య లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం వాటిని అందజేశారు. అనంతరం విద్యార్థుల ఆటలపోటీలకు, మిఠాయిలకు రూ. పది వేలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, ఎస్ఎంసీ చైర్మన్ సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు, కేబీ లక్ష్మీదేవి, సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు.

సచివాలయ భవనం ప్రారంభం

రాయదుర్గంరూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆవులదట్ల గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని విప్ కాలవ శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. అలాగే మండలంలోని ఆవులదట్ల గ్రామంలో యాదవ కులస్థులు నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.

ఏఐతో ట్రాఫిక్ కంట్రోల్

ప్రారంభించిన జేసీపీఆర్


కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్

తాడిపత్రి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే మొట్టమొదటిసారిగా పట్టణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టంను స్థానిక పోలీస్‌స్టేషన్ సర్కిల్, గాంధీసర్కిల్ వద్ద మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సురక్షిత ట్రాఫిక్ వ్యవస్థతో రద్దీని తగ్గించడంతోపాటు వారికి ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాల్సిందిగా ప్రతి గంటకు ఒకసారి ఏఐ మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. పలు ప్రాంతాల్లో ఈ సిస్టంను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేంద్రనాథ్, సభ్యులు రాజా, భూమా సూరి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పుస్తకాల పంపిణీ

తాడిపత్రి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆవుల తిప్పాయపల్లి సమీపంలోని శ్రీ రమణ మహర్షి అనాథ ఆశ్రమంలోని 50మంది పిల్లలకు రూ.6వేలు విలువజేసే నోటుపుస్తకాలు, పెన్నులు, సబ్బులు పంపిణీచేశారు. కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులు హుస్సేన్‌పీరా, జక్కన్న, శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.



రాయదుర్గంలో బస్సును ప్రారంభిస్తున్నప్రభుత్వ విప్ కాలవ, గుంతకల్లులో బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

స్త్రీశక్తికి శ్రీకారం

మహిళలకు ఉచిత బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యేలు

రాయదుర్గం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ పాతబస్టాండ్‌లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందించే స్త్రీశక్తి పథకాన్ని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకాలల్లో భాగంగా సీఎం చంద్రబాబు స్త్రీశక్తి పథకాన్ని అమలుచేసి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారన్నారు.

● గుంతకల్లు: స్థానిక ఆర్టీసీ బస్టాండులో ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కోక్కటిగా అమలుపరుస్తున్న సీఎం చంద్రబాబు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు.

● కళ్యాణదుర్గంరూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీ శక్తి మహిళా బస్సులను మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి, వైస్‌చైర్మన్ కోనంకి రాజశేఖర్, ఆర్డీఓ వసంత్‌బాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, టీడీపీ నాయకులు ప్రారంభించారు.

● తాడిపత్రి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీశక్తి పథకం బస్సులను మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, డిపో మేనేజర్ మురళీధర్ శుక్రవారం ప్రారంభించారు.

● ఉరవకొండ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీశక్తి పథకం కార్యక్రమాన్ని తహసీల్దారు మహబూబ్‌బాషా, ఇన్‌చార్జీ ఎంపీడీఓ శంకర్, టీడీపీ నాయకులు ప్రారంభించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

బొమ్మనహాళ్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్‌ల్లో గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో మండలంలోని శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన శైలజ అధిక మార్కులు సాధించింది. దీంతో ఆ విద్యార్థికి టీడీపీ యువనాయకుడు రవిచంద్రసాగర్ రూ. 5 వేలు నగదు అందజేశారు.

● పామిడి : స్థానిక టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అంబకర్ దినేష్ రూ. 5వేలు, ప్రణతిబాయికి రూ. 3వేలు, డీ శైలజకి రూ.2 వేలు అందజేశారు. గణితంలో అధిక మార్కులు సాధించిన అంబకర్ దినేష్‌కి రూ. 2116 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షఫీ, నాగరాజు, అనీల్ రాజు, బుజ్జిబాబు, శ్రీనివాసు లు, బాబాసలాం, కృష్ణారావు, జీవన్, పుల్లయ్య, గాదిలింగప్ప పాల్గొన్నారు.

● పెద్దవడుగూరు : వీరన్నపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, మండలకేంద్రంలో 2023 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు దాదా పు రూ.20వేలు విలువగల క్రీడాదుస్తులను పంపిణీచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పవన్, రమేష్, బాలకృష్ణ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఇన్‌ఫ్లో 2,041 క్యూసెక్కులు

బెళుగుప్ప, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు 2,041 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో, 2001 క్యూసెక్కులు ఔట్‌ఫ్లో ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీటినిల్వ 1.806 టీఎంసీలు ఉన్నట్లు చెప్పారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



గుమ్మఘట్ట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనబావి బీసీ కాలనీలో పలు మెయిన్ లైన్ విద్యుత్ స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఇక్కడ నివాసముంటున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ ఈదురు గాలులకు ఏ క్షణంలో స్తంభాలు కూలి.. ప్రమాదం సంభవిస్తుందోనని భయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


కసాపురం ఆలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఈఓ, సిబ్బంది


కూడేరు తహసీల్దారు కార్యాలయంలో..


గుత్తి కోర్టులో స్వాతంత్ర్యయోధుల చిత్రపటాలకు న్యాయాధికారి సాధుబాబు నివాళి


గుత్తి ఎంపీడీఓ కార్యాలయంలో..


బెళుగుప్పలో విద్యార్థులు, నాయకుల ర్యాలీ


కుందుర్పిలో జెండాను ఆవిష్కరిస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు చిత్రలింగప్ప


శెట్టూరులో తహసీల్దార్ కార్యాలయంలో..


కంబదూరులో శ్రీ శారదా విద్యావిహార్‌లో చిన్నారుల వేషధారణ


కళ్యాణదుర్గంలో ప్రజావేదిక వద్ద..


ఉరవకొండ టీడీపీ కార్యాలయంలో..


వజ్రకరూరులో జెండా వందనం..


పుట్లూరు పోలీస్ స్టేషన్‌లో...


పెద్దవడుగూరులో చిన్నారులతో ఎస్ఐ ఆంజనేయులు


యల్లనూరు తహసీల్దార్ కార్యాలయంలో..


యాడికి ఎంపీడీఓ కార్యాలయంలో...


పెద్దపప్పూరులో సర్పంచ్ జయమ్మ జెండా వందనం


తాడిపత్రి పద్మవాణి పాఠశాలలో చిన్నారుల వేషధారణ


బొమ్మనహాళ్ పోలీస్‌స్టేషన్‌లో..


కణేకల్లు తహసీల్దార్ కార్యాలయంలో..


గుమ్మఘట్ట తహసీల్దార్ కార్యాలయంలో..


విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయంలో..


పామిడిలో సరస్వతీ విద్యామందిరం విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్

యువకుడు మృతి

తాడిపత్రి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అనంతపురం కక్కలపల్లి కాలనీకి చెందిన మనోహర్, వసంత దంపతుల కుమారుడు నవీన్ (35) బేల్దారి పనులు చేసేవాడు. రెండు రోజుల క్రితం పట్టణంలోని గాంధీనగర్‌లో బేల్దారి పని చేస్తూ భవనంపై కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మరణించాడు. నవీన్ అవివాహితుడు. కేసు దర్యాప్తులో ఉంది.

పోక్సో కేసు నమోదు

తాడిపత్రి, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): ఓ బాలికకు మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసిన కేసులో యల్లనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన నాగ మల్లేష్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఆ బాలికను నమ్మించి కిడ్నాప్ చేసి తీసుకెళ్లడంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు గాలించి ఆ బాలికను, నాగ మల్లేష్‌ను గుర్తించి.. తీసుకొచ్చారు. మల్లేష్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

అదుపులో గంజాయి ముఠా.!

తాడిపత్రి, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరు ఇతర జిల్లాల నుంచి గంజాయి తీసుకువచ్చి పట్టణవాసులకు విక్రయిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



కుందుర్పికి చెందిన యువకులు గురు, సత్తి, సోము, తిమ్మరాజు గ్రామంలోని భారీ ఎత్తు ఉన్న కొండపై ఉన్న రాయిపై జాతీయ జెండా రంగులను పోసి దేశభక్తిని చాటుకున్నారు.
-కుందుర్పి


మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఐసీడీఎస్ తాడిపత్రి ప్రాజెక్టు పరిధిలోని ఆసుపత్రి పాలెం సెక్టార్ పరిధిలో గ్రేడ్ 2 అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమాదేవి
-తాడిపత్రి


మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శెట్టూరు పశువైద్య ఏడీ నాగలింగేశ్వరరెడ్డి
-శెట్టూరు


బెళుగుప్ప ఎస్ఐ శివకు ఉత్తమ అవార్డు అందజేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్పీ జగదీష్
-బెళుగుప్ప

గుంతలమయంగా జాతీయ రహదారి




గుంతకల్లుటౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పాతగుంతకల్లులోని అంకోలా-నెల్లూరు జాతీయ రహదారి గుంతలమయమైంది. పాత శివాలయం వద్ద భారీ గుంతలు ఉన్నాయి. వాల్మీకి సర్కిల్, బీరప్ప సర్కిల్‌లోనూ గుంతలు పడ్డాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు వెళ్లలేని పరిస్థితులున్నాయి. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి అధికారులు స్పందించి.. ఆ గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

గుత్తిరూరల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపేట గ్రామాశివారులో శ్రీకృష్ణ ఆలయంలో శనివారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తునట్లు యాదవ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో శనివారం వేకువజామున స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. గుత్తిలోని మస్రోసత్రం వద్ద నుంచి, గాంధీచౌక్, రాజీవ్ సర్కిల్ మీదుగా కొత్తపేట వరకు శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని వీధులగుండా భజనలు చేస్తు, మేళాతాళతో ఊరేగిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.